క్లుప్తంగా

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

మిర్యాలగూడ : పట్టా భూమి ఉన్న రైతులు ప్రభుత్వం అందించే రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ ఏఓ సరిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 28 జూన్ 2024లోపు భూమి పట్టా కలిగి ఉండి 18నుంచి 59ఏళ్ల వరకు ప్రతి రైతు ప్రభుత్వం అందించే రైతు బీమా పథకానికి అర్హులని పేర్కొన్నారు. ఆధార్‌కార్డును కేవలం వయస్సు ప్రామాణీకంగా మాత్రమే తీసుకోవడం జరుగుతుందని, ప్రతి రైతు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్‌కార్డుల జీరాక్స్ కాపీలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఆగస్టు 4వ తేదీ వరకు స్థానిక రైతు వేదిక కార్యాలయంలోని ఏఈఓలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు బీమాలో తప్పుల సవరణకు ఈనెల 30 వరకు అవకాశం ఉందని, గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోకూడదని తెలిపారు.

గుర్రంపోడు : గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకోనివారు, కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు అందిన వారు రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి కోరారు. 2024 జూన్ 28 వరకు డిజిటల్ సంతకాలు అయిన వారు. కొత్త పాసుపుస్తకదారులు ఆయా క్లస్టర్ల పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతు బీమా దరఖాస్తుతోపాటు పట్టాదారు పాసుపుస్తకం జీరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్, నామినీ ఆధార్ కార్డు జీరాక్స్‌లను సంబంధిత విస్తరణాధికారులకు ఇవ్వాలని కోరారు.

చెరువులు, కుంటలను నింపాలి

వేములపల్లి : సాగర్ ఎడమకాల్వ ద్వారా నల్లగొండ జిల్లాలోని చెరువులను, కుంటలను నింపాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగర్ ఎడమకాల్వ ద్వారా ఖమ్మం జిల్లా పాలేరు జలాశయానికి నీటిని అధికారులను కాపలా పెట్టిమరీ తరలించుకుపోతున్నా జిల్లాకు చెందిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. నల్లగొండ జిల్లాలో ఎండిపోయిన చెరువులను, కుంటలను నింపకుండా ఖమ్మం జిల్లాకు నీటిని తరలించడమేంటని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా ప్రజాప్రతినిధుల అలసత్వం వల్ల ఇక్కడి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా ప్రజాప్రతినిధులు స్పందించి చెరువులు, కుంటలను నింపి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి రాంరెడ్డి, వల్లంపట్ల ప్రణీత్‌రెడ్డి, రొండి శ్రీనివాస్, కోడిరెక్క వెంకన్న, సైదులు, ఎల్లయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

హాలియా : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సుజాత ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. అనుముల మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 22న సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మారుతి వెంకట్‌రెడ్డి

వేములపల్లి (మాడుగులపల్లి): మాడుగులపల్లి మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన పెరుమాళ్ల లక్ష్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ మారుతి వెంకట్‌రెడ్డి లక్ష్మయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఐ యాదయ్య

చింతపల్లి : తెలంగాణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం పోస్టర్‌ను ఆదివారం ఎస్ఐ యాదయ్య చింతపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రారెడ్డి, సంఘం అధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి బోడ రాజు, నల్లశంకర్, గిరి, నర్సింగ్, కృష్ణగౌడ్, సుధాకర్, శ్రీశైలం, మహేష్, శివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా గురు పౌర్ణమి



దేవరకొండ : పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్, తదితరులు



మిర్యాలగూడ టౌన్ : ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

హాలియా : గురు పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం హాలియా పట్టణంలోని షిర్డీ సాయి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో తెల్లవారుజామున కాగడ హారతి, బాబాకి 108 కలశాలతో కలశాభిషేకం, పంచామృతాభి షేకం, పుష్పార్చన, సంస్థాన్ హారతి, సామూహిక విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం, సామూహిక సాయి సచ్చరిత్ర పారాయణం కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పట్టణంలోని పురవీధుల్లో సాయినాధుని విగ్రహాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తేలపోలు శేఖర్, ప్రధాన కార్యదర్శి బాణోతు సక్రూనాయక్, కోశాధికారి మిట్టపల్లి శివకుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి, చీదళ్ళ లింగయ్య, మిట్టపల్లి వాసులు, చిట్టిప్రోలు వెంకటేశ్వర్లు, వెంపటి శ్రీనివాస్, తేలప్రోలు బాలకృష్ణ, రవీందర్, గణేష్, శశిరేఖ, రాజేశ్వరీ, ధనలక్ష్మి, శోభ, మాధవి, ఆలయ ప్రధాన అర్చకులు మనోజ్ పాండే, రమణాచార్యులు ఉన్నారు.

వెలుగులు ప్రసాదించేవారే గురువు

మిర్యాలగూడ : అజ్ఞాన్ని(చీకటిని) పారద్రోలుతూ /జ్ఞానాన్ని(వెలుగును) ప్రసాదించే వారే గురువులని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం వ్యాస పూర్ణిమ సందర్భంగా పట్టణంలో మిర్యాలగూడ యోగా క్లబ్ ఆధ్వర్యంలో యోగా గురువు చీదెళ్ల వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సురేష్, నాగేశ్వర్‌రావు, రాజేందర్, పంతులునాయక్, కోల సైదులు, గుడిపాటి కోటయ్య, అంజిరెడ్డి, బాషానాయక్, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం పట్టణంలోని హనుమాన్‌పేట సాయిబాబా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని శ్రీసాయిదత్తాశ్రమంలో ఆదివారం గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సామూహికంగా భజనలు చేస్తూ పల్లకి ఉత్సాహంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం హారతి అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే తడకమళ్ల చౌరస్తా నుంచి రాజీవ్ చౌరస్తా మీదుగా సాగర్ రోడ్డు లో నుంచి గాంధీ విగ్రహం వరకు సాయినాథుడి రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. గురు పౌర్ణమి సందర్భంగా సాయినాధుడికి ప్రత్యేకంగా మహిళలు హరతులతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ప్రతాప్, కార్యదర్శులు నరేందర్, మట్టయ్య, సోమన్న, జగన్నాధరావు, జానకిరాముడు పాల్గొన్నారు.

పతంజలి యోగా ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో పతంజలి యోగా ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం యోగా క్లబ్ నిర్వాహకులు పొలిశెట్టి లక్ష్మయ్య, తడకమళ్ల రాంచందర్‌రావు, చిదేళ్ల వెంకటేశ్వర్లు, రాచయ్యలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోల సైదులు,. రాజేందర్, గోవర్ధన్‌రెడ్డి, వీరారెడ్డి, సురేష్, యాదయ్య, సత్యం, శంకర్‌నాయక్, అనసూర్య, కీర్తన తదితరులున్నారు.

దేవరకొండ : పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబ దేవాలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువ జాము నుండే భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గురుపౌర్ణమి పురస్కరించుకొని దేవాలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు.

సామూహిక వ్రతాలు

నాగార్జునసాగర్ : గురుపౌర్ణమిని పురస్కరించుకోని నందికొండ పైలాన్‌కాలనీలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం భక్తులు సామూహిక వ్రతాలు వ్రతాలు నిర్వహించారు. కాగడ హారతి, కలశాభిషేకం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

త్రిపురారం : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం గురు పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శివాలయం నుంచి త్రిపురారం వీధుల్లో భక్తులు భజన,కొలాలటం, నృత్యాలతో సాయిబాబాను పల్లకిపై ఊరేగించారు. పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



నాగార్జునసాగర్ : సాయిబాబా ఆలయంలో సామూహిక వ్రతాలు చేస్తున్న భక్తులు



తిపురారం : సాయి బాబా విగ్రహాన్ని పల్లకిపై ఊరేగిస్తున్న భక్తులు



హాలియా : కలశాలతో వస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

హాలియా మున్సిపల్ కమిషనర్‌తో రేపు ఫోన్ ఇన్



హాలియా మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య అధ్వానంగా ఉందా..ఓపెన్ ప్లాట్లు, ఖాళీ స్థలాలు చెత్తా చెదారంతో నిండుకుపోయాయా.. డ్రైయినేజీలు, రోడ్లు సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా.. .అయితే మీ సమస్యలపై నేరుగా మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేయండి. మున్సిపల్ కమిషనర్‌తో ఈనెల 23వ తేదీన 'సాక్షి' ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తోంది.



మున్వర్ అలీ, మున్సిపల్ కమిషనర్

తేది. 23.07.2024 మంగళవారం
సమయం : ఉదయం 10.00 నుంచి 11.00 గంటల వరకు

దయల్ చేయాల్సిన ఫోన్ నంబర్ : **9676519557**

మిర్యాలగూడ మున్సిపాలిటీలో 11మంది ఉద్యోగులు బదిలీ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో 11 మందిని బదిలీ చేస్తూ శనివారం రాత్రి హైదరాబాద్ 5వ రీజినల్ డైరెక్టర్ జె. శ్రీనివాస్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మిర్యాలగూడ మున్సిపాలిటీలో పని చేస్తున్న సినియర్ అసిస్టెంటు(ఆర్ఐ) రాకేష్‌కుమార్ దేవరకొండ, ఈ రవికుమార్(యుడీఆర్ఐ) భూదాన్‌పొచంపల్లి, ఎంఎ రహీం(యుడీఆర్ఐ) నల్లగొండ, సీనియర్ అసిస్టెంట్ ఎం. కళ్యాణి నల్లగొండ బదిలీ కాగా వీరి స్థానంలో భువనగిరి (యూడీఆర్ఐ)గా పని చేస్తున్న ఆర్ఎం సాంబయ్య, జనగాం మున్సిపాలిటీలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ బి. రవీందర్, భూదాన్‌పొచంపల్లి మున్సిపాలిటీలో పని చేస్తున్న సాజీ మిర్యాలగూడకు బదిలీపై రానున్నారు. అదే విధంగా జూనియర్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న కె. నాగ జ్యోతి, ఎ. సత్యనారాయణ, ఆర్ చంద్రశేఖర్‌లు నల్లగొండ, జి. దయాకర్‌రెడ్డి దేవరకొండకు బదిలీ కాగా వీరి స్థానంలో నల్లగొండ మున్సిపాలిటీలో పని చేస్తున్న జె. భాగ్యమ్మ, డి. ఈశ్వర్, ఎండీ మాజీద్‌ఖాన్‌లు నల్లగొండ నుంచి మిర్యాలగూడ మున్సిపాలిటీకి బదిలీపై వస్తున్నారు. మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్‌గా పని చేస్తున్న వి. పుష్పలత, పి. భిక్షం నల్లగొండ, ఖలీల్ హాలియాకు బదిలీ కాగా వీరి స్థానంలో యర్ర సైదులు నల్లగొండ మున్సిపాలిటీ నుంచి మిర్యాలగూడకు బదిలీపై వస్తున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన ఆకారపు నారాయణమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది. దీంతో మండల కాంగ్రెస్ నాయకులు నారాయణ ఇంటికి వె వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివస్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య, త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, పావనగుండ్ల వెంకటాచారి, నారాయణ, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

నాగార్జునసాగర్ : అసెంబ్లీ సమావేశాలలో ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సమస్యలను చర్చించి పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధిసంస్థ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. బుద్ధవనంలో నిర్వహించిన బుద్ధ పరివర్తన కార్యాక్రమానికి హాజరైన వారికి తమ సమస్యలను విన్నవిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వీఓఏ జిల్లా అధ్యక్షులు దుర్గయ్య, తరి భిక్షమయ్య, మేడారం సత్యనారాయణ, బికోజీ నాయక్, వల్లపు రాజేశ్వరి, జటావత్ సరోజ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

వైద్య శిబిరాలతో పేద ప్రజలకు మేలు

గుర్రంపోడు : గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు మేలు జరుగుతుందని లయన్స్ క్లబ్ గెలాక్సీ అధ్యక్షుడు మారెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో గౌతమ్ మోడల్ స్కూల్‌లో లయన్స్ క్లబ్ గెలాక్సీ ఆధ్వర్యంలో ఐకాన్ ఆస్పత్రి వైద్యులతో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా విరివిగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. సుమారు 400 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోఆరినేటర్లు పానుగోటి మనోహర్ రావు, ఆసుపత్రి వైద్యులు శశాంక, రవిశంకర్, శశింద్ర, సాయి మౌనిక, లావణ్య, నీలకంఠం సైదులు, సిబ్బంది ప్రవీణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు



ఎస్టీ హాస్టల్‌కు వెళ్లే దారిలో రక్షణ కంచె లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్



యల్లాపురంలో ప్రధాన రోడ్డు పక్కన..

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలో పలుచోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్డు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చిన అధికారులు వాటి చుట్టూ కంచెలు వేయకపోవడంతో ప్రమాదాలకు తావిచ్చే విధంగా ఉన్నాయని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. వాహణదారులు ఏ మాత్రం అదుపుతప్పిన ట్రాన్స్‌ఫార్మర్లకు తగిలినా ప్రాణాలు కోల్పోవడం ఖాయమని ప్రయాణికులు అంటున్నారు. ఇప్పటికే చాలా చోట్లా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచలు లేకపోవడంతో గేదెలు, మేకలు వంటి మూగ జీవాలు విద్యుదాఘాతానికి బలైనట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రాములు

చింతపల్లి : స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన బీజేపీ జెండా ఎగురవేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చెనమోని రాములు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన స్థానిక సంస్థల వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ ఎన్నికల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి గ్రామంలో స్థానిక ఎన్నికలలో బీజేపీ జెండా ఎగరేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్‌యాదవ్, సముద్రాల నగేష్, శ్రీనివాస్, వెన్నం శేఖర్, రాజేస్‌సాగర్, మధు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండటౌన్: ఎస్‌బీఐ అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ మహమ్మద్ అలీముద్దీన్ అన్నారు. చిన్న మధ్యతరగతి వ్యాపారస్తులకు అందించే రుణాలపై ఆదివారం స్థానిక ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్‌లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులకు రుణ మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సకాలంలో రుణాలు చెల్లించి తిరిగి లోన్లు పొందాలని రుణగ్రహీతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు వంశీ, రంజిత్ గుప్తా, మైథిలి, త్రివేది, ప్రకాష్ రావు, సుశీల్ చంద్ర, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

పెద్దఅడిశర్లపల్లి : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడంపై ఆదివారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాక్టర్‌లతో ర్యాలీ నిర్వహించారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కను నాటారు. అనంతరం రైతువేదిక వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ : అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన 346 మంది లబ్దిదారులకు దాదాపు రూ.98లక్షల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలంపల్లి నర్సింహ, పల్లా నర్సింహారెడ్డి, సిరాజ్‌ఖాన్, నాయిని మాధవరెడ్డి, బద్యానాయక్, నాగభూషణం, వేమన్‌రెడ్డి, అరుణసురేష్, యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

గ్రామాల అభివృద్ధికి కృషి

చింతపల్లి : గ్రామాల అభివృద్ధికి తనవంతుకృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలో సాయిబాబా దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. వర్షాకాలం కావడంతో విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ఏఈఈ, ఏడీ, నాయకులు నాగభూషణం, ముచ్చర్ల యాదగిరి, సదానందం, మల్లేష్, శ్రీనివాస్, రియాజ్‌పాషా, జహంగీర్ పాల్గొన్నారు.



చింతపల్లి : ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

రైతు సంక్షేమానికి పెద్ద పీట

కొండమల్లేపల్లి : రైతుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించి రైతు రుణమాఫీ సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏక కాలంలో రైతులకు రూ.31వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అర్హులైన రైతులకు రూ.2లక్షల రుణమాఫీపై ఎలాంటి సందేహాలు పెట్టుకోవద్దని, వచ్చే నెల 15లోగా రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. అనంతరం కొండమల్లేపల్లిలో నిర్వహించిన రైతు రుణమాఫీ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ, వేణుధర్‌రెడ్డి, ఎంఏ.సిరాజ్‌ఖాన్, శ్రీధర్‌రెడ్డి, వేమన్‌రెడ్డి, మాధవరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, సురేష్, పాల్గొన్నారు.

అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



కృష్ణను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

హాలియా : ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పసుపులేటి కృష్ణను ఉమ్మడి అనుముల మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా ఆ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హాలియా పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా నూతన అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ, గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సభ్యులకు ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నడ్డి మల్లేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, నాగరాజు, నాగార్జున, లింగాల సైదులు, జిల్లా కమిటీ సభ్యులు అస్లం, గురు, రవీందర్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, నవీన్, బ్రహ్మం ఉన్నారు.

వసతి గృహం పరిశీలన

నల్లగొండ టూటౌన్ : ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల ప్రభుత్వ బాలుర ఎస్సీ వసతి గృహాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాకి నరసింహ, దాసరి ఈశ్వర్, కృష్ణ, ముత్యాల శంకర్‌రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీసీచైర్మన్, ఎమ్మెల్యేలకు..



సన్మానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

నాగార్జునసాగర్ : తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ(టీటీడీసీ) చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలను నందికొండ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కౌన్సిలర్లు మందారఘువీర్(బిన్ని) రామకృష్ణ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. వీరు బుద్ధవనంలో నిర్వహించిన ధర్మచక్రపరివర్తన కార్యక్రమానికి హాజరుకాగా అనంతరం బుద్ధవనంలో సన్మానించారు.